

# తెలంగాణ దిశ

## భాగ్యనగరి


హైదరాబాద్ | రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ - మల్కాజిగిరి    సోమవారం, జూన్, 23, 2025    పేజీలు : 08


# సెయింట్ అన్నేస్' (ST.ANNE'S SCHOOL) స్కూల్ యజమాన్యంపై ఫిర్యాదు

## కావాలనే ST.ANNE'S ను ST.ANN'S గా బోర్డు పెట్టారు..,

## తర్వాత చూసుకోలేదని బుకాయిస్తున్న యజమాన్యం...








డీఈఓకు ఫిర్యాదు చేస్తూ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి రాసిన లేఖ

**కుషాయిగూడ, జూన్ 22, (తెలంగాణ దిశ) :** ఒకే ఒక అక్షరం తేడాతో స్కూల్ ప్రారంభించిన యజమాన్యం అదే అక్షరాన్ని చూపించకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్న వైనం కుషాయిగూడలో చోటు చేసుకుంది. నగరంలో ST.ANN'S కు ఉన్న క్రెడిట్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన  అవసరం లేదు. ఇదే పేరును వాడుకొని ST.ANNE'S పేరుతో స్కూల్ ఏర్పాటు చేశారు. అంత వరకు బాగానే ఉంది. కానీ స్కూల్ బోర్డులో మాత్రం ST.ANN'S అని తాటికాయలంతా అక్షరాలతో రాశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీకు దిక్కున్న చోట చెప్పుకొండని సమాధానం ఇస్తున్నారు. ST.ANN'S బ్రాండ్ పేరుతో రాత్రికి రాత్రే సుమారు వంద అడ్మిషన్లు చేసేశారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు అసలు విషయం తెలిసిన తల్లిదండ్రులు లబోదిబోమం టున్నారు. దీనికి తోడు కుషాయిగూడ పారిశ్రామిక ప్రాం తంలో ప్రమాదకరంమైన వెట్ ఇండియా ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీ నుంచి వెలు వడే విష వాయువు లు, దుర్వాసన మధ్య స్కూల్ ను ఏర్పాటు చేయడం అనేక వివాదాలకు తావి స్తుంది. దీంతో తల్లిదండ్రులు స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డిని కలిసి తమ గోడు వెళ్ల బోసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన వారు తక్షణమే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయ కుమారితో పాటు స్కూల్ ఎడ్యుకేషన్ రీజినల్ డైరెక్టర్ (ఆర్ జెడి) లకు ఫిర్యాదు చేశారు. చేసిన తప్పు చాలదన్నట్లు పాఠశాల యజమాన్యం కుషాయిగూడ పోలీసులను ఆశ్రయించి తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదు ఇచ్చేందుకు ప్రయత్నించారని తెలిసింది. ఒకే ఒక అక్షరం తేడాతో స్కూలు పెట్టుకోవచ్చునని నిబంధన ఉ న్నప్పటికీ అసలు అదే అక్షరాన్ని మిస్ చేసి బోర్డులు పెట్టుకోవడంలో ఆంతర్యమేమిటిని.!? స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఇలా పేరు మార్చి బోర్డు పెట్టుకోవడం ఏమిటని ప్రశ్నించిన వారిపై స్కూల్ యజమాన్యం దౌర్జన్యానికి దిగి దిక్కున చోట చెప్పుకోండి అని హెచ్చరించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా స్కూల్ యజమాన్యం వైఖరిపై తల్లిదండ్రులు స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డిలకు ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా స్కూల్ యజమాన్యం వైఖరిని నిరసిస్తూ సోమవారం ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు విద్యార్థి సంఘాలు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. చట్టంలో ఉన్న లోసుగులను ఆధారం చేసుకుని విద్యా వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.


Telangana State Police Department


Reception Centre Acknowledgement

Police Station : Kushaiguda    District : Rachakonda
Acknowledgment Number : RCK/KGUDA_RCHKD/210625/01860
Date & Time of Submission : 21-06-2025 17:59
Applicant Name : shirisha reddy singireddy    Service Name : Petition
Applicant Contact No : 9206363636    Sub Service : Crime Petition

Issue Authority
Name : KONDA ARUNA DEVI
Rank : PC

Contact the Below Officers for any Assistance

| Office Number | Mobile Number |
|---|---|



స్కూల్ పై స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పత్రాలు




# నాగారం మున్సిపాలిటీ జేఏసీ బృందం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు ప్రారంభం

## - సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ నేత ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**నాగారం, జూన్ 22, (తెలంగాణ దిశ)** : నాగారం మున్సిపాలిటీ జేఏసీ బృందం ఆధ్వర్యంలో 22 కాలనీల మీదుగా మురికి కాలువ నిర్మించాలని నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలను ప్రారంభించారు. రూ. 80 కోట్లతో 22 కాలనీ మీదుగా 36 వంకరలతో మురుగు కాలువ నిర్మించవద్దని వారు కోరారు. ప్రధాన రహదారిపై కేవలం రూ. 20 కోట్లతో ఎనిమిది వందల మీటర్ల మురుగు కాలువ నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుందని వారు వివరించారు. ఈ నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సంఘీభావం పలికారు. దీక్షా శిబిరం హాజరై ఆందోళనకారులతో దీక్షా శిబిరంలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం జేఏసీ అధ్యక్షులు జయకుమార్, నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు వెంకటరెడ్డి, హరిబాబు, మాజీ వార్డు సభ్యులు సాయినాథ్ గౌడ్, జేఏసీ సెక్రెటరీ కమలాకర్, జేఏసీ వైస్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి, జేఏసీ సభ్యులు వేణుగోపాల్, సతీష్ రెడ్డి, టిడిపి అధ్యక్షులు జంగారెడ్డి, ఉమాశంకర్ గౌడ్, దీపక్ తివారి, ఆశా బిందు, కాలనీవాసులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






---



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## 'ఆక్సీకేర్ "ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## - ఆక్సీకేర్ ఎండి చైతన్య రెడ్డి


**కీసర, జూన్ 22, (తెలంగాణ దిశ)** : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఈసీఐఎల్ చౌరస్తాలోని ఆక్సీకేర్ హాస్పిటల్ ఎండి చైతన్య రెడ్డి సూచించారు ఆదివారం కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఈస్ట్ హనుమాన్ నగర్ లో ఆక్సీకేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఈ శిబిరంలో కంటి పరీక్షలు, రాండమ్ బ్లడ్, షుగర్, రక్తపోటు, ఈసీజీ పల్స్, ఆక్సిమెట్రీ తదితర పరీక్షలను నిర్వహించి ఉ చితంగా మందులను అందజేశారు. నేత్ర వైద్యుడు డాక్టర్ సివారేఖ శిబిరానికి హాజరైన వారికి కంటి పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈస్ట్ హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వి.



ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఎ. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ ఎస్. బ్రహ్మయ్య, కోశాధికారి బి. శ్రీనివాసచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కె. వెంకట్ రెడ్డి, వెంకటేష్ సలహాదారులు డివి. సత్యనారాయణ కేసి. సురేష్ కె. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బీపీ, షుగర్ మెడికల్ క్యాంపుకు విశేష స్పందన


## జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోట శ్రీనివాస్



**చర్లపల్లి, జూన్ 22, (తెలంగాణ దిశ)** : బీపీ, షుగర్ మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించిందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ అన్నారు. జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీలు తమ సామాజిక బాధ్యతగా నిర్వహిస్తున్న 118వ నెల మెడికల్ క్యాంపు ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపులో మొత్తం 150 మందికి సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోట శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటి జన జీవితంలో అధిక ఒత్తిడితో కూడిన జీవన శైలి కారణంగా చాలా మంది యువత నుంచి వృద్ధుల వరకూ బీపీ, షుగర్ వంటి జీవనశైలితో కూడిన వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. అయితే చాలా మంది తమ ఆరోగ్య పరిస్థితిపై అప్రమత్తంగా లేకుండా, చివరి దశలో వైద్యులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. అందుకే ఆరోగ్యంపై అవగాహన పెంచే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని రక్తపోటు (బీపీ), షుగర్ స్థాయిలను పరీక్షించారు. అవసరమైన వారికి తగిన సూచనలు, జీవనశైలి మార్పులపై సలహాలు అందించారు. కాగా పలువురు వయోజనుల వద్ద షుగర్ స్థాయిలు నగటు మించినట్టు గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. వారి కోసం ప్రత్యేకంగా డైట్ చార్ట్, వ్యాయామ సూచనల జాబితాను అందించారు. శిబిర నిర్వహణలో వాలంటీర్ల పాత్ర ప్రస్తావించదగ్గదని శ్రీనివాస పేర్కొన్నారు. యువ వాలంటీర్లు ఎంతో నిబద్ధతతో ముందుండి శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్, కోశాధికారి పిట్ల నాగరాజు, మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ, నాయకులు శ్రవణ్ కుమార్, నరసింహారావు, శేషు, కర్ణాకర్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, సోమయ్య చారి, వెంకటరమణ, సురేష్, మధు, డాక్టర్లు దేవిక, జయరాజు, దీప్తి, లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం





## మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,జూన్ 22, (తెలంగాణ దిశ) :** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కర్రోళ్ల బాలకృష్ణ రూ. 1, 40 లక్షలు,రావుల కిష్టమ్మ రూ. 60 వేలు, సక్కుబాయి రూ. 60 వేలు ప్రియాంక రుద్ర రాజు రూ.42 వేలు నీరజ క్రైమా రూ. 45 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, ఆగంరెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, లూకాస్, కాప్రా సాయిగౌడ్, అమరేశ్వరి, కిరణ్ గౌడ్, ఎస్ వి. కిట్లు, బాలయ్య బాబు, మహేందర్ ముదిరాజ్, రాజునాయక్, ధర్మేందర్ నాయక్, సుజీత్ రెడ్డి, శ్రీరాములు, అన్నపురెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా



## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, జూన్ 22, (తెలంగాణ దిశ) :** నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డిని కోల్పోవడం బాధాకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కృష్ణ రెడ్డి నగర్ (బంజారా కాలనీ) లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలనీ లో పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

